| Publication | Andhra Prabha | Edition | Mumbai | Date | 08.05.2017 | Page No. | 06 |
|---|---|---|---|---|---|---|---|






# గతి క్యూ4 లాభం రూ.7.7 కోట్లు

**హైదరాబాద్ :** గతి లిమిటెడ్ మార్చితో ముగిసిన త్రైమాసికంలో స్టాండ్ఎలోన్ ప్రాతిపదికన నికరలాభం రూ.7.7 కోట్లు ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.5.99 కోట్లు నమోదు చేసింది. డిస్ట్రిబ్యూషన్‌నుంచిసప్లయి చెయిన్ వరకు వ్యాపారాలు నిర్వహిస్తున్న గతి అమ్మకాల విషయానికి వస్తే రూ.126.07 కోట్లకు చేరగా.. క్రితం ఏడాది ఇదే కాలంలో రూ.131.38 కోట్లుగా ఉంది. మొత్తం ఆర్థిక సంవత్సరానికి చూస్తే అమ్మకాలు రూ.526.33 కోట్లు, నికరలాభం రూ.29.77 కోట్లు కాగా క్రితం ఆర్థిక సంవత్సరం రూ.498 కోట్లపై రూ.19.83 కోట్లు నికరలాభాన్ని ఆర్జించింది. బోర్డు ఆఫ్ డైరెక్టర్లు రూ.2 ముఖ విలువలపై40 శాతం డివిడెండ్ రూ.0.80 పైసలు ప్రకటించినట్లు గత వ్యవస్థాపకుడు సీఈవో మహేంద్ర అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు.



| Publication | Andhra Jyothy | Edition | Mumbai | Date | 07.05.2017 | Page No. | 06 |
|---|---|---|---|---|---|---|---|

# 40 శాతం తగ్గిన గతి లాభం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): గతి లిమిటెడ్ మార్చితో ముగిసిన త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలను ప్రకటించింది. జనవరి-మార్చి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం ఏకంగా 40 శాతం క్షీణించి 9.3 కోట్ల రూపాయలుగా నమోదైంది. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ నికర లాభం 15.54 కోట్ల రూపాయలుగా ఉంది. త్రైమాసిక సమీక్షా కాలంలో కంపెనీ కన్సాలిడేటెడ్ రాబడులు కూడా 3.4 శాతం తగ్గి 418.4 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. కాగా మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను 1,704.1 కోట్ల రూపాయల మొత్తం రాబడిపై 29.5 కోట్ల రూపాయల నికర లాభాన్ని ఆర్జించింది. ఇ-కామర్స్ రంగంలో మందగమనం, డీమానిటైజేషన్ కారణంగా కార్యకలాపాలు మందగించటంతో 2016-17లో నిరుత్సాహకరమైన పనితీరును కనబరిచినట్లు గతి ఫౌండర్, సిఇఒ మహేంద్ర అగర్వాల్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి Sun, 07 May 2017
epaper.andhrajyothy.com/c/18852498

| Publication | Eenadu | Edition | Mumbai | Date | 08.05.2017 | Page No. | 06 |
|---|---|---|---|---|---|---|---|

# గతి లాభంలో 40% క్షీణత

ఈనాడు, హైదరాబాద్: గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికి గతి ఏకీకృత నికర లాభం, ఏడాది క్రితం ఇదే కాలంతో పోలిస్తే 40 శాతం క్షీణించి రూ.9.3 కోట్లకు పరిమితమైంది. ఏకీకృత ఆదాయం స్వల్పంగా 3.4 శాతం పెరిగి రూ.418.4 కోట్లకు చేరిందని కంపెనీ వెల్లడించింది. 2016-17కు నికర లాభం 19.9 శాతం తగ్గి రూ.29.5 కోట్లకు చేరగా, ఆదాయం 1.3 శాతం పెరిగి రూ.1,704.1 కోట్లుగా నమోదైంది. పెద్ద నోట్ల రద్దు ఇ-కామర్స్ రంగంపై ప్రతికూల ప్రభావాన్ని చూపిందని ఆ ప్రభావం కంపెనీ పనితీరుపై పడిందని గతి సీఈఓ మహేంద్ర అగర్వాల్ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన గతి ఎక్స్‌ప్రెస్ డిస్ట్రిబ్యూషన్, సప్లై చైన్ సేవలను అందిస్తోంది.

| Publication | The Hans India | Edition | Mumbai | Date | 08.05.2017 | Page No. | 06 |
|---|---|---|---|---|---|---|---|

# Gati's PAT up 86.5% in Q4

BUSINESS BUREAU

**Hyderabad:** GATI Ltd, a leading provider of express distribution and supply chain solutions, reported that its consolidated net profit after minority interest dropped by 40 percent to Rs 9.3 crore in Q4 FY17 over last year, but grew 86 percent sequentially from Rs 5 crore in Q3 FY16-17. The company has announced its financial results for the fourth quarter and fiscal year ended March 31, 2017.

The company registered consolidated revenue, for fourth quarter, of Rs 418.4 crore, down 3.4 per cent over previous corresponding quarter. Gati consolidated full year revenue for FY16-17 stands at Rs1,704.1 crore, up 1.3 percent over the previous year. The consolidated net profit after minority interest dropped by 19.9 per cent to 29.5 crore in FY16-17 from previous year.

THE HANS INDIA